డి. విజయభాస్కర్

# బ్రహ్మరాత

• నాటకం •

# బ్రహ్మరాత

## (నాటకం)

(రంగస్థలం బ్రహ్మలోకం. తెర తీయగానే శ్లోకం వినిపిస్తుంది)

శ్లో : – అసతోమా సద్గమయా!
తమసోమాజ్యోతిర్గమయా!
మృత్యోర్మాం అమృతంజ్గమయా!

(ద్వారపాలకులు ప్రవేశించాడు.)

**ద్వా.పా** : పరమాత్మ స్వరూపులారా!

చీకటినుండి వెలుగుకి, తాత్కాలిక స్థితి నుండి శాశ్వతత్వమునకు, మరణము నుండి జననమునకు నిత్యము పరివర్తనము చెందుటయే బ్రహ్మపదార్థము యొక్క మౌలిక స్వరూపం. తదనుగుణంగా భూలోకమునందు వివిధ రకములైన వృక్షజాతులుగా, క్రిమికీటకాదులుగా, జంతువులుగా, మానవులుగా జన్మలు పొందడానికి, పునర్జన్మలెత్తడానికి అర్హతలు పొందిన మీ అందరికీ బ్రహ్మలోకం తరపున స్వాగతం! సుస్వాగతం!

చతుర్ముఖులైన బ్రహ్మదేవులకు నాలుగుదిక్కుల కార్యాలయములున్నవి. వృక్షజాతులన్నీ దక్షిణంవైపు, క్రిమికీటకాదులు పడమరవైపు, జంతుజాలాలు ఉత్తరంవైపు, మానవులు తూర్పువైపునున్న కార్యాలయములో, వామభాగమున స్త్రీలు, కుడివైపునున్న కార్యాలయములో పురుషులు మీ మీ తలరాతలు వ్రాయించుకోవాల్సి ఉన్నది.

(అంతకు కాస్త ముందుగా కనిష్ఠ, గరిష్ఠ, శ్రేష్ఠులు వచ్చి వారి స్థానాల్లో ఆసీనులయ్యారు) వారు కనిష్టులు – మానవులు తెచ్చుకున్న ప్రారబ్ధపత్రములను పరిశీలించి, తదనుగుణంగా నుదుటిపై చిత్తుప్రతిని వ్రాయుదురు. వీరు గరిష్ఠులు – కనిష్ఠులు వ్రాసింది సరగ్గా ఉన్నదీ లేనిదీ పరిశీలించి తగుమార్పులు చేయుదురు. ఇక వీరు శ్రేష్ఠులు – సాక్షాత్తు బ్రహ్మదేవులంతటి వారు. వీరి సంతకమున్నచో బ్రహ్మదేవులు నిశ్చితంగా వారి ఆమోద ముద్ర నొసంగెదరు. (బ్రహ్మదేవులు వస్తున్న అలికిడైంది అటు వైపు వెళ్ళి చూసివచ్చి) సకలలోక సృష్టికర్త, సర్వజీవుల భాగ్యాభాగ్య నిర్ణేత, విధాత అయిన బ్రహ్మదేవులు విచ్చేయుచున్నారు. సావధానులై ఉండవలె.

(బ్రహ్మదేవుడు ప్రవేశించారు.)

**ముగ్గురు** : (లేచి వినమ్రంగా నమస్కరించి)

బ్రహ్మదేవులకు అభివాదం.

**బ్ర** : శుభమస్తు! సృష్టి స్థితి లయల్లో – సృష్టి బహుకష్టమైన ప్రక్రియ. అందునా ప్రాణుల భవిష్యత్తు యావత్తూ ఇక్కడే నిర్ణయించి పంపుట అన్యులకు సాధ్యంకాదు. అంతకష్టమైనది. కనుకనే అది బ్రహ్మవిద్య అయినది. అది ఈ బ్రహ్మకు మాత్రమే సాధ్యమైనది. మన కార్యాలయం పనితీరు గూర్చి మనసమర్థత గూర్చి చతుర్దశభువనములలోను ఎంతో మంచి ప్రచారం జరుగుతున్నది. బ్రహ్మలోకపు నిష్పక్షపాతపోకడ గురించి తెల్సుకొనుటకు ఆకస్మిక తనిఖీలు చేయవల్సిందిగా అష్టదిక్పాలకుల్ని, సప్తరుషుల్ని ఏకాదశరుద్రుల్ని, ద్వాదశగణపతుల్ని ఆహ్వానించియున్నాం.

**గరి** : ఈ తనిఖీలు ఎక్కువై అసలు పని కుంటుపడుతున్నది.

**శ్రే** : అయినా తప్పు కాదు దేవా! ప్రచారమూ, ప్రశంసలు పనికి రెండు ఊతకర్రలు.

**బ్ర** : మన కీర్తి ప్రతిష్ఠలు చూసి మనసాటివారు అసూయపడుచున్నారు. మన పరిపాలనా విధానమును రహస్యంగా తెలుసుకురమ్మని శంకరుడు తనకింకరుల్ని పంపినట్టు సమాచారం. విష్ణువు వేగులచేత నివేదికల్ని రప్పించుకొని అధ్యయనం చేయుచున్నట్టు భోగట్టా! కాబట్టి....

**శ్రే** : అర్థమైంది ప్రభూ! వచ్చిన పేరుకు మచ్చరాకుండా శ్రమిస్తాం.

**బ్ర** : బాగు! బాగు! మానవులారా! జన్మలన్నింటిలోను మీది పరమోత్కృష్టమైన జన్మ. మీ ఆయుష్షు, ఆరోగ్యం, భోగం, భాగ్యం అన్నీ మీ లలాటలిఖితంపైనే ఆధారపడియుండును. మీ మీ గుణకర్మలచేతను, మీ పాపపుణ్య శేషవిశేషముల చేతను శైశవదశను పొందుదురు గాక! మేము మిగిలిన మూడు కార్యాలయములను ఒక్కమారు పర్యవేక్షించి మరల వత్తుము.

(బ్రహ్మదేవుడు వెళ్ళిపోయాడు)

**శ్రే** : ఈ దినం కార్యభారం ఎక్కువగా ఉన్నట్లున్నది. కొంతమందిని నేరుగా నాదగ్గరకు పంపించండి! నువ్విలా రా! (లోనకువెళ్లాడు)

**కని** : అటులనే దేవరా!

(వరుసగా మానవులు వస్తున్నారు. ఒక రాజకీయనాయకుడు శ్రీరాములు లైనుతప్పుకొని శ్రేష్ఠుని దగ్గరకు వెళ్ళాడు. లైనులో ఒక అధికారి విజయకుమార్ కనిష్ఠుని దగ్గరకు వచ్చాడు. ఆ వెనుక, రామలింగం వెళ్ళబోయాడు – కానీ కనిష్ఠుడు ఆపెయ్యడంతో ఆగిపోయాడు. విజయకుమార్ నుదుటి మీద ఏదోరాస్తున్నాడు.)

వి.కు : ఏం రాస్తున్నావు?

కని : ప్రారబ్ధ పత్రమందున్నది.

వి.కు : దాంట్లో ఏవుంది?

కని : అది అన్యులకు అగోచరం.

వి.కు : నువ్వే చెప్పు ఏం రాస్తావో!

కని : చెప్పకూడదు.

వి.కు : పోనీ మార్చగలవా?

కని : ఎంతసాహసం!

వి.కు : సంపద కావాలంటే సాహసం చెయ్యాలికదా!

కని : సంపదా?

వి.కు : వచ్చే జన్మలో నేను కోరుకున్న జీవితం, డబ్బు, పవర్, నానుదుటన రాసే వనుకో.

గరి : త్వరగా పంపకుండా ఆమాటలేమిటి?

కని : (గరిష్ఠుల దగ్గరకు వచ్చి) చూసారా గరిష్ఠులవారూ! ఈ అల్పుడెలా ప్రలోభపెట్టుచున్నాడో

గరి : ఏమనుచున్నాడు.

కని : తలరాత తారుమారుచేసినచో కానుకగా బంగారమిస్తాడట.

గరి : ఆఁ!!! (వి.కు దగ్గరకొచ్చి ప్రారబ్ధపత్రం తీసుకొని చూసి) భూలోకమును వదిలినా ఆ బుద్ధులు వదల్లేదట్రా? కనిష్ఠా! వీనిప్రారబ్ధం కడుదరిద్రంగా ఉన్నది. నీ విశేషాధికారంతో దాన్నింకా ఛండాలం చేయుము.

కని : తిక్క కుదిరినది. త్రికరణ శుద్ధిగా పరమపవిత్రమైన మమ్ము ప్రలోభపెట్టుటకు ప్రయత్నించితివి. అది మహాపాపం. నాకున్న విశేషాధికారంతో నిన్ను శిక్షించి జ్ఞానోదయం కలిగించెదను.

వి.కు : ఆగాగు... నీ కసలు విశేషాధికారం ఉందా? లేకపోతే ఇందులో ఏదుంటే అది రాయడమేనా?

గరి : పాతబస్తీలో పుట్టేటట్టు వ్రాయుము. నాలుగుకత్తిపోట్లు తగిల్తే తెలుస్తుంది. మనకున్న విశేషాధికారం.

వి.కు : విశేషాధికారాన్ని ఉపయోగించుకొని నాలుగు రాళ్ళు సంపాదించుకోండయ్యా!

గరి : రాళ్ళెందుకు, పళ్ళూడగొట్టుకొనుటకా?

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Brahmarata**

* * *